గౌరవనీయ న్యాయమూర్తి కె. లక్ష్మణ్

క్రిమినల్ పిటిషన్లు నెం.4396 మరియు 4400/2021

**ఉమ్మడి ఉత్తర్వు:-**

కూకట్ పల్లి వద్ద, సైబరాబాద్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి-కం-IX అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, 06-05-2021 తేదీన, సి.సి.నెం.36/2020 మరియు సి.సి.నెం.27/2020 లోని తీర్పులలోని దేశ బహిష్కరణ ఉత్తర్వును రద్దు చేయవలెనని మరియు సైబరాబాద్, సైబర్ క్రైమ్ యొక్క అధీనము నుండి తనను విడుదల చేయవలెనని కూడా, మిస్టర్ బెయిలీ గ్యూ లాండ్రీ, పిటిషనరు, 1973, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, సెక్షన్ 482 క్రింద ఈ రెండు క్రిమినల్ పిటిషన్లను దాఖలు చేసెను.

2. పిటిషనరు ఒక్కరే, ఇమిడి ఉన్న అంశము ఒక్కటే, మరియు కక్షిదారులు లేవనెత్తిన వివాదాంశములు కూడా ఒక్కటే ఐనందున, రెండు క్రిమినల్ పిటిషన్లు కలిపి ఆలకించబడినవి మరియు ప్రస్తుత ఉమ్మడి ఉత్తర్వు ద్వారా పరిష్కరించబడినవి.

3. పిటిషనరు యొక్క ప్రాజ్ఞ న్యాయవాది శ్రీ.పి.శశి కిరణ్, మరియు రాష్ట్రము కొరకు ప్రాజ్ఞ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆలకించబడినారు.

4. తేది.06-05-2020 నాటి, సి.సి.నెం.27/2020 మరియు సి.సి.నెం. 36/2020లోని తీర్పులోని దేశ బహిష్కరణ ఉత్తర్వు ఈ రెండు క్రిమినల్ పిటిషన్ లోను సవాలులో ఉన్నది.

5. కేలండర్ కేసుతో వ్యవహరించుచూ, సి.ఆర్.పి.సి. సెక్షన్ 248 క్రింద తీర్పు ప్రకటించుటలో ఏ వ్యక్తినీ గానీ లేక విదేశీ పౌరుణ్ణి, ఎటువంటి ఉల్లంఘన పైనా దేశ బహిష్కరణ ఉత్తర్వు ఇచ్చు అధికారము మేజిస్ట్రేట్ కు లేదని, పిటిషనరు

యొక్క ప్రాజ్ఞ న్యాయవాది శ్రీ.పి.శశి కిరణ్ నివేదించెను.

6. 1946, ఫారినర్స్ చట్టం (క్లుప్తంగా 'చట్టం') క్రింద అట్టి చట్టం నిబంధనల ఉల్లంఘనపై, ఒక విదేశీ పౌరుని దేశ బహిష్కరణ చేయుటకు, అందు ఒక పద్ధతి నిర్దేశించబడినదనీ, కానీ ఆయన ప్రకారం, అట్టి చట్టంలోని నిబంధనల ఉల్లంఘనపై ప్రాజ్ఞ మేజిస్ట్రేట్ కు ఏ విదేశీ పౌరుని దేశ బహిష్కరణ ఉత్తర్వునిచ్చు అధికారం లేదు.

7. రెండు సి.సి.నెం.27/2020 మరియు సి.సి.నెం.36/2020 తీర్పుల పరిశీలన, పిటిషనరు ఐవరీ కోస్టు చెందినవాడని తెలియచేయుచున్నది. అతని వద్ద, పాస్ పోర్టు నెం.17ఎపి188083 నెంబరు. కల, 30-10-2022 వరకు చెల్లుబాటగు అట్టి దేశానికి చెందిన పాస్ పోర్టు కల్గియున్నాడు. ఉద్యోగ వీసాపై అతను ఇండియా వచ్చినాడు. తేది.07-02-2020 వరకు చెల్లుబాటు కాగల ఇండియా వీసా కల్గియున్నాడు. ఐ.పి.సి. సెక్షన్ల 417, 419, మరియు 420 మరియు 2000 ఐటి. ఏక్టు సెక్షన్ 66 (సి) మరియు (డి) క్రింద నేరములకు, రెండు కేసులు అనగా,సి.ఆర్.నెం.198/2019 మరియు సి.ఆర్.నెం.137/2020లలో చిక్కుకోనెను. పేర్కొన్న రెండు కేసులలోను ఆరోపణలు చాలామటుకు అవే తాను, ఉద్యోగ మిప్పిస్తానని అసలు- ఫిర్యాదీలను ప్రేరేపించి వారిని మోసగించెను.

8. దర్యాప్తు పూర్తైన తర్వాత, దర్యాప్తు అధికారి, పైన చెప్పిన రెండు నేరములలో ఆరోపణ పత్రములను దాఖలు చేసెను మరియు అవే సి.సి.నెం.27/2020 మరియు సి.సి.నెం.36/2020గా స్వీకరించబడినవి. విచారణ నిర్వహించిన తర్వాత, తేది.06-05-2021 రెండు తీర్పులలోనూ ప్రాజ్ఞ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి- కం-IX మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, సైబరాబాద్, కుకట్ పల్లి వద్ద, పిటిషనర్లను నిర్దోషిగా ప్రాకటించెను. పిటిషనర్ను నిరపరాధిగా పేర్కొనుచూ, ఏ ఇతర కేసులలోను అతని అవసరం లేనట్లయితే,

వెనువెంటనే నిందితుని విడుదల చేయవలెనని, ఇండియా అతనిపై ఏ ఇతర కేసులు లేనట్లయితే, అతనిని తన స్వంత దేశానికి వెంటనే పంపివేయాలని ప్రాజ్ఞ మేజిస్ట్రేట్ ఆదేశించెను.

9. అతనిని దేశం నుండి పంపివేయాలను ఉత్తర్వులు కల తేది 06-05-2021 రెండు తీర్పుల వలన వ్యధితుడిపై పిటిషనరు, దానిని చేయుట కొరకు రెండు క్రిమినల్ పిటిషన్లను వేసెను.

10. పిటిషనరు యొక్క వాదన దృష్ట్యా సి.ఆర్.పి.సి.లోని సంగతమైన నిబంధనలను సూచించుట ప్రస్తుతానికి సంబంధించినది. సి.ఆర్.పి.సి. నందలి, అధ్యాయము XIX మేజిస్ట్రేట్ ద్వారా వారెంటు కేసుల విచారణతో వ్యవహరించును. సి.ఆర్.పి.సి., సెక్షన్ 248, నిర్ధోషిత్వము లేక దోషిత్వ నిర్ణయములతో వ్యవహరించును. అందువలన, చెప్పబడిన నిబంధనల ప్రకారం, పూర్తి విచారణ తర్వాత, కారణములను తెలుపుతూ విచారణ కోర్టు నిందితుని నిర్ధోషి లేక దోషిగా నిర్ణయించవచ్చును. ప్రస్తుత కేసులో, ప్రాజ్ఞ మేజిస్ట్రేట్, పూర్తిగా విచారణ నిర్వహించిన తరువాత, తేది 06-05-2021 గల తీర్పులు రెండింటిని, కేలండర్ కేసులోని ప్రస్తుత పిటిషనరును నిర్ధోషిగా తీర్పు చెప్పెను. కానీ, ఉదహరించిన తీర్పులలో, మేజిస్ట్రేట్, తన స్వంత దేశానికి వెనువెంటనే పిటిషనర్ను పంపివేయాలని ఉత్తర్వు నిచ్చెను.

11. తీర్పులు రెండింటిని చదివిన మీదట, పిటిషనరును దేశ బహిష్కరము ఉత్తర్వు నిచ్చుటకు మేజిస్ట్రేట్ ఎటువంటి కారణములు చూపలేదని వెల్లడవును. తేది 06-05-2021 నాటి రెండు తీర్పులలోను, విదేశీ పౌరుడైన పిటిషనరు చట్ట వ్యతిరేకంగా ఇండియాలో ఉంటున్నట్లు, మేజిస్ట్రేట్ ఏ కారణము తెలుపలేదు. పైన చర్చించినట్లుగా, చట్ట నిబంధనల ఉల్లంఘన పైన లేక వేరుగా కూడా, ఏ విదేశీ పౌరునికి దేశ బహిష్కరణ ఉత్తర్వునిచ్చు అధికారమును ప్రాజ్ఞ మేజిస్ట్రేట్ కల్గియుండ లేదు. సి.ఆర్.పి.సి. సెక్షన్ 248 క్రింద, అందున్న

నిందితుని దోషి లేక నిర్దోషిగా ప్రకటనకు సంబంధించించు, వరకే ప్రాజ్ఞ మేజిస్ట్రేట్ తన పరిశీలనలను పరిమితము చేసుకొనవలెను. ఏ ఉల్లంఘన కొరకు ఏ విదేశీ పౌరుని దేశ బహిష్కరణ కొరకు ఉత్తర్వు నిచ్చు అధికారమును ప్రాజ్ఞ మేజిస్ట్రేట్ కలిగి ఉండలేదు. అందువలన, పై చర్చ దృష్ట్యా సి.సి.నెం.27/2020 మరియు సి.సి.నెం.30/2020లలో తేది 06-05-2021 నాటి తీర్పులు రెండిటిలోనూ, ఐవరీ కోస్టు జాతీయుడైన పిటిషనరు/నిందితుని దేశ బహిష్కరణ ఉత్తర్వు చట్ట వ్యతిరేకము మరియు సి.ఆర్.పి.సి. నిబంధనలను విరుద్ధమైనది. పైన కేలండర్ కేసులను వ్యవహరించుచూ దేశ బహిష్కరణ ఉత్తర్వు జారీ చేయుటకు ప్రాజ్ఞ మేజిస్ట్రేట్ కు అనుమతిని, సివిల్ ప్రొసీజర్ కోడ్ ఇవ్వదని గుర్తించుట కూడా అవసరము. అందువలన, సి.సి.నెంబర్లు.27/2020 మరియు సి.సి.నెం.30/ 2020 రెండిటిలో తేది 06-05-2021, పిటిషనరుపై దేశ బహిష్కర ఉత్తర్వు సంబంధించు మేరకు, రద్దు చేయబడినది.

12. కొన్ని సంబంధించిన సాక్ష్య పత్రములతో పాటు, 15-06-2021 తేది గల, కమిషనరు సైబరాబాద్, సైబర్ నేరాల పోలీసు స్టేషన్, పోలీసు సబ్ ఇన్స్ పెక్టర్ సమర్పించిన వ్రాత పూర్వక ఆదేశములను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రవేశపెట్టినవి గుర్తించవల్సిన అవసరమున్నది. విదేశీ పౌరుడైన ప్రస్తుత పిటిషనరుకు వ్యతిరేకంగా దేశ బహిష్కరణను జారీ కొరకు ఒక మనవితో, తీర్పు ప్రతిని అందుకున్న తర్వాత, తేది 17-05-2021న, శంషాబాద్, హైదరాబాద్ నందలి బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ (బిఓఐ), భారత ప్రభుత్వం (జిఓఐ), విదేశీ ప్రాంతీయ రిజిస్ట్రేషన్ అదికారి (ఎఫ్.ఆర్.ఆర్.ఓ), సైబరాబాద్ కమిషనర్ ఆఫీస్, డెప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు క్రైమ్స్ కు లేఖ వ్రాసినట్లు, నిర్దిష్టము పేర్కొనబడినది. సదరు మనవిననుసరించి, తన యొక్క తేది 18-05-2021 గల ఉత్తర్వు ద్వారా, ఎఫ్.ఆర్.ఆర్.ఓ. ఒక విదేశీ పౌరుడైన ప్రస్తుత పిటిషనర్ను, రహస్య స్థలమునకు పోవు అవకాశం వున్నదని, లేక దేశ భద్రతకు విఘాతం

కల్గించు అవాంఛనీయ కార్యకలాపాలలు పాల్గొను అవకాశ యుండునని, హైదరాబాద్ సి.సి.ఎస్ ప్రాంగణలు నుండి బయటకు పోరాదని ఆదేశించెను. కతార్ ఎయిర్ వేస్ ద్వారా 02-06-2021న ప్రస్తుత పిటిషనరు ప్రయాణం కొరకు సైబర్ నేర పోలీసులు టిక్కెట్లు బుక్ చేసినట్లుగా కూడా ఇంకనూ తెలియ చేయబడింది. కానీ, ఇండియా నుండి ప్రయాణించు వినియోగదారులు ఎల్.ఓ.ఎస్.లో ప్రవేశించుటకు అనుమతించలేదని, సైబర్ క్రైమ్ పోలీసులకు, కతార్ ఎయిర్ వేస్ ఆఫీసు మెయిల్ ద్వారా తెలియ పర్చినారు. సదరు కారణములపై పిటిషనరును ఇంకా పంపివేయలేదు. పేర్కొన్న వ్రాతపూర్వక, 15-06-2021 ఆదేశములో సంబంధింత అధికారుల అనుమతి పొందిన తర్వాత, పిటిషనర్ను అతని దేశానికి పంపివేయబడునని కూడా పేర్కొనబడింది. పిటిషనరు యొక్క వీసా 07-02-2020 నాటికే కాలదోషం పట్టిందని మరియు చట్ట వ్యతిరేకంగా ఈ దేశంలో వుంటున్నాడని కూడా పేర్కొనబడింది. సైబరాబాద్ కమిషన రేటు కు  చెందు సైబరు నేరముల పోలీసు స్టేషన్, పోలీసు సబ్ ఇన్స్పెక్టర్, వీసా, పాస్ పోర్టు, సైబరాబాద్, సి.సి.ఎస్. డిప్యూట్ కమిషనర్ యొక్క లేఖ, ఎఫ్.ఆర్.ఆర్.ఓ జారీ చేసిన తేది.18-05-2021 ఎఫ్.ఆర్.ఆర్.ఓ ఉత్తర్వుల ప్రతులను, కితార్ ఎయిర్ వేస్ నుండి తీసుకున్న నోటీసు, 15-06-2021 తేది వ్రాతపూర్వక  ఆదేశములలో తెల్పిన నివేదనల రుజువుగా అతని వ్రాతపూర్వక ఆదేశములతో పాటుగా, టిక్కెట్లు, దాఖలు చేసెను. దీని దృష్ట్యానే, చట్టం ఏర్పరచిన పద్ధతి క్రమమును పేర్కొనుట సందర్భోచితము చట్టంలోని సెక్షన్-3, ఉత్తర్వులు చేయు అధికారముతో వ్యవహరించును, చట్టంలోని 3(2)సి, ఒక విదేశీయుడు, ఇండియాలో గాని, లేక అందలి ఏ నిర్దేశిత ప్రాంతములో గాని ఉండరాదు మరియు చట్టంలోని 3(2)(ఇ) క్రింద ఒక విదేశీయుడు, నిర్ధేశించబడు షరతులను లేక క్రింది నిర్ధేశించిన వాటిని పాటించవలెను:-

(i) ఒక నిర్ధేశిత ప్రాంతములో అతన్ని నివసించవలనని కోరబడును.

(ii) అతని కదలికపై ఏవిధమైన నిషేధమునైనా విధించబడును.

(iii) అతని గుర్తింపు ఆధారము సమర్పించుట, మరియు నిర్ధేశిత స్థలము మరియు సమయమున అధికార సంస్థకు మరియు అట్టి వివరములు నిర్ధేషించబడునట్లుగా లేక ఆదేశించబడినట్లుగా అతను ఇవ్వవల్సియుండును.

(iv) అతని ఫోటో, మరియు వేలిముద్రలు తీసుకొనుటకు అనుమతించవల్సియుండును, మరియు అతని చేతి వ్రాతనమూనాలు మరియు చేవ్రాలు అధికార సంస్థకు, నిర్ధేశించబడు లేక నిర్ణయించబడు మరియు స్థలము మరియు సమయమున ఇవ్వవాల్సియుండును.

(v) నిర్ధేశించబడు లేక నిర్ణయించబడు, స్థలము మరియు సమయమున, అధికార సంస్థచే, అటువంటి వైద్య పరీక్షకు తనంతట తాను లోనగుటకు అతను అవసరమగును.

(vi) నిర్ధేశించబడు లేక నిర్ణయించబడు ఆదేశించబడిన, నిర్ధేశిత వర్ణన గల వ్యక్తుల సహ చర్యము నుండి అతను నిషేదించబడును.

(vii) నిర్ధేశిత మరియు నిర్ణయించబడు కార్యకలాపాములలో పాల్గొనుట నుండి అతనిని నిషేదించబడు

(viii) నిర్ధేశించబడిన మరియు నిర్ణయించబడిన వస్తువులను

కల్గియుండుట మరియు వాడుట నుండి అతను నిషేదించబడును.

(ix) నిర్ధేశించబడు లేక నిర్ణయించబడునట్లుగా ఏ విధముగా ప్రత్యేకముగా, వేరు విధంగా అతని ప్రవర్తనను క్రమబద్ధీకరించబడును.

13. చట్టంలోని సెక్షన్ 14, చట్టంలోని నిబంధనల అతిక్రమణపై జరిమానా గురించి వ్యవహరించును, అది, ప్రస్తుత క్రిమినల్ పిటిషన్లలో ఇమిడి ఉన్న దావాను పరిష్కరించుటకు సంబంధించి ఉన్నది, క్రింది విధంగా ఉదహరించబడినది:

14. చట్ట నిబంధనల అతి క్రమణపై జరిమానా మొదలగునవి–

ఎవరైనా–

(a) ఇండియాలోని ఏ ప్రాంతములోనైనా, అతనికి జారీ చేయబడిన వీసాపై ఇవ్వబడిన కాల పరిమితిని దాటి ఉన్నట్లయితే;

(b) ఇండియాలో అతని ప్రవేశము మరియు ఉండుటకు, అతనికివ్వబడిన చెల్లదగు వీసాలోని షరతులు ఉల్లంఘించు ఏ చర్యనుచే పట్టినట్లయితే;

(c) చట్టంలోని నిబంధనలు, లేక దాని క్రింద చేయబడిన ఏ ఉత్తర్వు లేక ఈ చట్టం సంబంధములో ఇవ్వబడిన ఏ ఆదేశము లేక ఈ చట్టం క్రింద ఎటువంటి నిర్ధిష్ట శిక్ష నిబంధన చేయబడినప్పుడు ఉల్లంఘించినట్లయితే;

ఐదు సంవత్సరముల వరకు కాలపరిమితిపోడింగించబడు జైలు శిక్ష విధించబడవచ్చును మరియు జరిమానా కూడా అర్హమగును, సెక్షన్–3 సబ్ సెక్షన్ (2) క్లాజ్ (ఎఫ్) ని అనుసరించి అతను హామీ ఇచ్చినట్లయితే, అతని హామీ జప్తు చేయబడవచ్చును, మరియు అందు హామిగా ఉన్న ఏ వ్యక్తి అందులోని *జరిమానా* చెల్లించవల్సియుండును లేక అట్టి *జరిమానా* అతను చెల్లించనక్కరలేదో శిక్ష విధించిన న్యాయస్థానము

తృప్తి మేరకు అతను కారణము చూపవలెను.

*వివరణ:-* ఈ సెక్షన్ ప్రయోజనముల కొరకు, 1920, (34/1920), పాస్ పోర్ట్ (ఇండియాలో ప్రవేశం) చట్టం క్రింద చేయబడిన, 1950, పాస్ పోర్టు (ఇండియాలోకి ప్రవేశం) నిబంధనల క్రింద ఇవ్వబడిన అదే అర్ధము 'వీసా' కల్గియుండును."

ఈ విధముగా విదేశీ పౌరుని దేశ బహిష్కరణ కొరకు ఈ చట్టము ఒక ప్రత్యేక చట్టబద్ధీకరణ మరియు పద్ధతి క్రమమని నిర్ధిష్టముగా పేర్కొనబడినది.

14. భారత ప్రభుత్వ రాజ పత్రము ప్రకటన, 1992, విదేశీయులు నమోదు నిబంధనలు, నిబంధన-3, ఉప నిబంధన(1) ద్వారా ఎస్.ఓ.నెం.324(ఇ) ననుసరించి మరియు చట్టం, సెక్షన్-3(2)(సి) ప్రధానం చేసిన అధికార వినియోగంలో, సైబరాబాద్, సైబర్ నేరముల పి.ఎస్.కు చెందిన సి.ఆర్.198/2019 మరియు సి.ఆర్.నెం.137/2020లో చిక్కుకున్న, ఐవరీ కోస్ట్ జాతీయుడైన, ప్రస్తుత పిటిషనరు, అతను అజ్ఞాత వాసంలోకి వెళ్లు, లేక ఆ వాంఛనీయ కార్యకలాపములలో పాల్గొను, మరియు దేశ భద్రతకు భంగము కల్గించు అవకాశమున్నందు వలన1948, ఫారినర్స్ ఆర్డర్, పేరా-11(2) క్రింద, హైదరాబాద్, సి.సి.ఎస్, ఆవరణ నుండి విడిచి పోరాదని నిషేధం విధించవలెనని, తేది.18-05-2021న ఉత్తర్వు నెం.4/ఎఫ్.ఆర్.ఆర్.ఓ/హెచ్.వై.డి/ఎల్.ఆర్/ఎమ్.ఆర్.ఓ/2021, ఎఫ్.ఆర్.ఆర్.ఓ, నిర్ధిష్టంగా పేర్కొన్నదని గుర్తించుట కూడా సంధార్భోచితమే. సదరు ఉత్తర్వు పాటించకపోవుట, చట్టం క్రింద సెక్షన్ 14 క్రింద అతనిని న్యాయ చర్యలను అర్హుని చేయును. 17-05-2021 తేది గల సైబరాబాద్ కమిషనర్ కార్యాలయ, నేర విభాగం, పోలీసు జాయింట్ కమిషనర్ కోరిక మేరకు, 18-05-2021 తేది గల ఉత్తర్వును ఎఫ్.ఆర్.ఆర్.ఓ. జారీ చేసిను, సదరు 18-05-2021 ఉత్తర్వు అమలులో ఉన్నది.

15. పైన చెప్పినట్లుగానే, సైబర్ నేరముల పోలీసు పిటిషనరు కూడా, అతనిని తన స్వంత దేశం ఐవరీ కోస్టుకు పంపివేయుటకు కతార్ ఎయిర్ వేస్ ద్వారా, 26-06-2021న టిక్కట్లను తీసుకున్నారు, కానీ ప్రస్తుత కోవిడ్ -19 రోగ వ్యాప్తి పరిస్థితుల వలన, కతార్ ఎయిర్ వేస్ అభ్యర్ధన పై ప్రస్తుత పిటిషనర్ యొక్క దేశ బహిష్కరణ జరుగలేదు. వ్రాత పూర్వక ఆదేశములలో, సంబంధిత అధికారుల అనుమతి పొందిన తరువాత, పిటిషనర్ను అతని దేశానికి పంపివేయబడునని, నిర్ధిష్టంగా పేర్కొనబడినది వ్రాతపూర్వక ఆదేశములలో, సంబంధిత అధికారుల నుండి అనుమతి దొరికిన వెంటనే, పిటిషనరును అతని దేశానికి పంపివేయబడునని నిర్ధిష్టలుగా పేర్కొనబడినది. అందువలన, పిటిషనరుకు అనుమతించిన వీసా 27-02-2020 నాటికే కాల దోషము పట్టినదను వివాదము లేదు. సైబరాబాద్ పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్ పెక్టర్ దాఖలు చేసిన వీసా ప్రతి పరిశీలన సదరు వాస్తవమును వెల్లడించును. పిటిషనరు 30-10-2022 వరకు చెల్లుబాటులో ఉండు, నెం.17 ఎపి.18083 గల ఐవరీ కోస్టు పాస్ పోర్టును కల్గియున్నాడనుటలో వివాదము లేదు. అందువలన, ఏ విధమైన ఉల్లంఘన పైన, ఒక విదేశీయుని బహిష్కరణ చట్టములో నిర్ధిష్టముగా పేర్కొనబడినది, మరియు నిబంధనలలో పేర్కొనబడినది. పోలీసు ఇంతకు ముందే సదరు పద్ధతి క్రమాన్ని చేపట్టినారు మరియు ఎఫ్.ఆర్.ఆర్.ఓ. ద్వారా 18-05-2021 తేది గల ఉత్తర్వు జారీ చేయబడింది. పిటిషనర్ను అతని స్వదేశానికి పంపు ప్రయత్నములు జరుగుతున్నవి.

16. పై చర్చ దృష్ట్యా, సైబరాబాద్, సైబర్ నేరాల పోలీసు అధీనము నుండి తనను వెంటనే విడుదల చేయమని కోరిన అభ్యర్ధన తిరస్కరించబడినది. పిటిషనరుకు ఏదైనా వ్యధ ఉన్నట్లయితే, దేశ భద్రత కారణముగా, హైదరబాద్, సి.సి.ఎస్. పరిసరముల నుండి అతనిని 18-05-2021 ఉత్తర్వు, ద్వారా, బయటకు పోరాదని ఎఫ్.ఆర్.ఆర్.ఓ ఇచ్చిన ఆదేశమును, అతను సవాలు

చేయవల్సియుండును. ఏదిఏమైనా, సైబరాబాద్ కమిషనరుకు చెందిన, సైబర్ నేరాల పోలీసు మరియు ఎఫ్.ఆర్.ఆర్.ఓ మరియు హైదరబాద్ పౌర అధికార సంస్థలు, సంబంధిత అధికార సంస్థలు నుండి అనుమతి పొందిన తరువాత, పిటిషనర్ను అతని స్వస్థలానికి పంపు ప్రయత్నములు వీలైనంత త్వరితంగా చేయవలెను.

17. పైన చెప్పిన ఆదేశములతో ఈ క్రిమినల్ పిటిషన్లు పరిష్కరించబడినవి. ఆ క్రమంలో, ఈ క్రిమినల్ పిటిషన్లలో, ఇతర పిటిషన్లు ఏవైనా అపరిష్కృతంగా ఉంటే అవి ముగించబడినవి.

కె.లక్ష్మణ్ , న్యాయమూర్తి

తేది.22-06-2021.